LIONS INTERNATIONAL

DISTRICT 316 D 2026-2027

Ln. **N.V.V.S.V. Prasad**

DISTRICT GOVERNOR

Ln. **CHENNAREDDY SRINIVASA REDDY**
First Vice District Governor

19th October 2026

Ln.Dr. **YERRAMREDDY GANDHI**
Second Vice District Governor

Ln. **M. RAVINDRA,** District Cabinet Secretary

Ln.Er. **P. PRABHAKARA RAO,** District Cabinet Treasurer

Minutes of the Second Cabinet Meeting of Lions International District 316D

held on 4th October, 2026 - Sunday at 9-30 a.m. at Annevari Kalyanamandapam, Kanuru, Vijayawada

ది. 04-10-2026, ఆదివారం ఉదయం గం. 9-30 లకు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316డి జిల్లా రెండవ కేబినెట్ సమావేశం అన్నేవారి కళ్యాణ మండపం, 100 అడుగుల రోడ్డు, కానూరు, విజయవాడలో జరిగింది.

జిల్లా గవర్నర్ లయన్ ఎన్.వి.వి.ఎస్.వి. ప్రసాద్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం వీడియో ద్వారా ప్రార్ధన, పతాక వందనంతో ప్రారంభమైంది. ప్రపంచ శాంతి కోసం ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది.

జిల్లా గవర్నర్ లయన్ ఎన్.వి.వి.ఎస్.వి ప్రసాద్ గారితో బాటు IPDG లయన్ వి.వి.పి.యస్. ఆంజనేయులు, 1st VDG లయన్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, 2nd VDG లయన్ డా॥ యర్రంరెడ్డి గాంధీ, హానరరీ కమిటీ చైర్‌పర్సన్ – మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ లయన్ గద్దె శేషగిరి, డిస్ట్రిక్ట్ గవర్నర్ అడ్వయిజర్, PMCC & MD GLT CO-ORDINATOR లయన్ దామర్ల శ్రీశాంతి, డిస్ట్రిక్ట్ కేబినెట్ అడ్వయిజర్, PDG లయన్ డి. గోపీనాథ్, DCS, DCT లు వేదిక నలంకరించారు.

సమావేశానికి హాజరు కాలేకపోతున్నట్లుగా తెలిపిన సభ్యుల వివరాలు కేబినెట్ సెక్రటరి లయన్ యం. రవీంద్ర చదివి వినిపించారు.

మీటింగ్ కు సంబంధించిన అజెండాని ఆమోదించవలసిందిగా గవర్నర్ గారు కోరిన మీదట సభ్యులందరూ ఏకగ్రీవంగా అజెండాను ఆమోదించడం జరిగింది.

హానరరీ కమిటీ చైర్ పర్సన్ లయన్ గద్దె శేషగిరి గారు అత్యవసరంగా వెళ్ళవలసి ఉన్నందున వారిని ముందుగా మాట్లాడించడానికి గవర్నర్ గారు సభ్యులను అనుమతిని కోరగా, అనుమతి ఇవ్వడం జరిగింది.

గవర్నర్ గారు వారి ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం అనుకున్న విధంగా అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నడిపిస్తున్న క్యాబినెట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. భారతదేశంలోనే రీజియన్ చైర్ పర్సన్ లేకుండా జోన్ చైర్ పర్సన్ తోటి ముందుకు వెళ్ళటానికి సిద్ధపడినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు కానీ నాకు దొరికిన 18 మంది జోన్ చైర్‌పర్సన్స్ ఎంతో బ్రహ్మాండంగా పనిచేస్తూ జిల్లాకి సహకరిస్తూ అనునిత్యం అన్ని కార్యక్రమాలకి క్లబ్బులను మోటివేట్ చేస్తున్నందుకు వారిని అభినందించారు. ప్రతి విషయంలోను మన జిల్లాలోని గౌరవ పాస్ట్ గవర్నర్‌లు అందరూ చక్కని సలహాలు అందిస్తూ జిల్లాకి సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

క్యాబినెట్ మీటింగ్ హోస్ట్ క్లబ్ అధ్యక్షులు లయన్ కె. బాలాజీ గారు మాట్లాడుతూ క్యాబినెట్ మీటింగ్ హోస్ట్ చేసే అవకాశం ఇచ్చినందుకు గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంవత్సరం విజయవాడ ఆటోనగర్ జెమ్స్ అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కల్పించినందుకు వారి హోమ్‌క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. పెద్దలు ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ చిగురుపాటి వరప్రసాద్ గారు మరియు కీర్తిశేషులు లయన్ పొట్లూరి గంగాధరరావు గారి స్ఫూర్తితో ఈ లయనిజంలోకి రావడం జరిగిందని తెలియజేశారు. గవర్నర్ గారు నిర్దేశించిన కార్యక్రమాలన్ని మా క్లబ్ తరఫున చేస్తామని తెలియజేసి ఈ అవకాశం ఇచ్చిన గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.

తదుపరి మొదటి క్యాబినెట్ మీటింగ్ యొక్క మినిట్స్ ఆమోదించవలసిందిగా గవర్నర్ గారు సభ్యులందరినీ కోరగా దానికి సభ్యులందరూ మొదటి క్యాబినెట్ సమావేశం మినిట్స్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు.

కేబినెట్ సెక్రెటరీ వారి యొక్క నివేదికను అందిస్తూ జులై 19వ తేదీన జరిగిన మొదటి క్యాబినెట్ మీటింగ్ తర్వాత జరిగిన కార్యక్రమాల యొక్క రిపోర్టును పి పి టి ద్వారా సమగ్రంగా అందించడం జరిగింది. దీనికి సభ్యులందరూ వారి యొక్క కరతాళ ధ్వనులతో జిల్లా కార్యదర్శిని అభినందించడం జరిగింది.

జిల్లా క్యాబినెట్ కోశాధికారి లయన్ పొట్టిముత్యం ప్రభాకర రావు గారు జులై 1వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించిన జమా ఖర్చు వివరాలు అకౌంట్ రూపంగా అందించడం జరిగింది. దీనిపై సభ్యులు కొన్ని వివరణలు కోరగా దానికి జిల్లా కోశాధికారి గారు వివరణలు ఇవ్వడం జరిగింది. వారు ఇచ్చిన వివరణలతో సంతృప్తి చెందిన సభ్యులు ఈ స్టేట్‌మెంట్ ని ఏకగ్రీవంగా ఆమోదించారు. జిల్లా కోశాధికారి ప్రభాకర్ గారు మాట్లాడుతూ,

ఇప్పటివరకు డిస్టిక్ డ్యూస్ చెల్లించిన క్లబ్ నాయకులందరికీ అభినందనలు తెలియజేస్తూ ఇంకను జిల్లా డ్యూస్ చెల్లించని వారు త్వరగా చెల్లించాలని కోరడం జరిగింది.

హానరరీ కమిటీ చైర్పర్సన్ మరియు మల్టిపుల్ కౌన్సిల్ సెక్రెటరీ లయన్ గద్దె శేషగిరి గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఎన్నో చక్కటి ప్రోగ్రాంలను నిర్వహిస్తూ వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకు వెళుతూ భారతదేశ చరిత్రలోనే రీజియన్ చైర్ పర్సన్స్ లేకుండా జోన్ చైర్పర్సన్ తోనే చక్కగా జిల్లాని నడిపిస్తున్న జిల్లా గవర్నర్ లయన్ ప్రసాద్ గారికి అభినందనలు తెలియజేశారు. అలాగే ఒకటవ తేదీ సాయంత్రం జరిగిన హానరరీ కమిటీ మీటింగ్ వివరాలు తెలియజేస్తూ ఈ హానరరీ కమిటీ మీటింగ్‌కు 14 మంది ఫాస్ట్ గవర్నర్లు హాజరయ్యారని వారందరూ చక్కగా జిల్లా గవర్నర్ గారికి సహకరిస్తున్నారని, గవర్నర్ గారు ప్రారంభించిన సిమెంట్ బెంచీల కార్యక్రమం, ఆర్టిఫిషియల్ లింబ్స్ కార్యక్రమానికి అందరూ వారి సహకారాన్ని అందిస్తామని తెలియజేశారని, అలాగే సభ్యత్వంలోనూ LCIFకి విరాళాలు అందించడంలోనూ నూతన క్లబ్బులను ప్రారంభించడంలో చక్కగా ముందుకు వెళుతున్న మన జిల్లా గవర్నర్ లయన్ ప్రసాద్ గారి కృషి అభినందనీయమని తెలియజేశారు.

ఇప్పటివరకు జిల్లాలోని 15 క్లబ్బులు మినహా అన్ని క్లబ్బులు ఇంటర్నేషనల్ డ్యూస్ చెల్లించారని మిగతా వారు కూడా అక్టోబర్ 15వ తేదీ లోపు వారి డ్యూస్ చెల్లించి, స్టేటస్కోలోకి వెళ్ళకుండా చూడాలని కోరారు. అలాగే హానరరీ కమిటీ మీటింగ్‌లో మన జిల్లాలో మరియు క్లబ్బు స్థాయిలో ఉన్న ట్రస్టుల గురించి సమగ్రంగా చర్చించడం జరిగిందని తెలియజేస్తూ, ఆయా ట్రస్టులు వివరాలు గవర్నర్ గారికి అందించాలని అలాగే ట్రస్ట్ ఉన్న ప్రతి వారు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఇన్‌కంటాక్స్ రిటర్న్స్ సబ్మిట్ చేయవలసి ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో ఉన్న ట్రస్టులు గాని, ఫౌండేషన్ గాని, లయన్ అనే పేరును గాని, లోగోని గాని వాడిన ఎడల లయన్స్ ఎంబ్లమ్ పాలసీ ప్రకారం ఇంటర్నేషనల్ నుండి అనుమతి తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు.

గవర్నర్ గారు మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ సంవత్సరం లయన్స్ ఇమేజ్ బిల్డింగ్ ప్రోగ్రాం మరియు ఏపీ లయన్స్ సేవా యజ్ఞంలో భాగంగా సిమెంట్ బెంచీల కార్యక్రమం, ఆర్టిఫిషియల్ లింబ్స్ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని తెలియజేశారు .

ఈ సిమెంట్ బెంచీల కార్యక్రమము ద్వారా ఏ మూలకెళ్లిన మన లయన్స్ సింబల్ కనపడే విధంగా ఈ బెంచీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా సమాజంలో లయన్స్ యెడల గౌరవం పెంపొందే విధంగా ఈ ప్రోగ్రాము ఉపయోగపడుతుందని తెలియజేస్తూ GAT టీం సభ్యులను వారి రిపోర్ట్ అందించవలసిందిగా కోరారు.

ముందుగా జిఎంటి కోఆర్డినేటర్ లయన్ పైడిమర్రి రామకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో మెంబర్షిప్ పై PPT రిపోర్టు ద్వారా సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈనాటికి మన జిల్లా మల్టిపుల్ లో మొదటి స్థానంలో ఉందని తెలియజేస్తూ, అక్టోబర్ నెలలో చేరే ప్రతి లయన్స్ సభ్యుడికి తన వంతుగా 1000 రూపాయలు అందజేస్తానని తెలియజేశారు.

GLT కోఆర్డినేటర్ లయన్ కె. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గవర్నర్ గారు సర్వీస్‌తో పాటు లీడర్షిప్ కూడా చక్కటి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాని ముందుకు నడిపిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో కనీసం 50 మంది నాయకులను తయారు చేసి తద్వారా క్లబ్బులకు జిల్లాకు వారి సేవలను వినియోగించుకోవాలని లక్ష్యంతో ILLI కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని దానికి 50 మంది లయన్స్ సభ్యులు హాజరై లయన్స్ విధి విధానాలపట్ల చక్కటి అవగాహన పొందారని దాని ఫలితంగా మనకు 87% సర్వీస్ కార్యక్రమాలను My LCI పోర్టల్లో రిపోర్టు చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది జోన్ చైర్‌పర్సన్స్ పాల్గొని వారి క్లబ్బులకు దిశానిర్దేశం చేస్తూ వారి ద్వారా పోర్టల్ ఎలా ఆపరేట్ చేయాలనే విషయాన్ని తెలియజేస్తున్నారని వారికి అభినందనలు తెలియజేశారు.

ఈ లీడర్‌షిప్ కార్యక్రమాన్ని నాలుగు విడతలుగా నిర్వహించడానికి సహకరించిన పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ లయన్ దామర్ల శ్రీ శాంతి గారికి, 1st VDG లయన్ చెన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారికి,2nd VDG లయన్ డా॥ యర్రంరెడ్డి గాంధీ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

GST జిల్లా కోఆర్డినేటర్ లయన్ టి. సుధీర్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లా గవర్నరు గారు చేపట్టిన సిమెంట్ బెంచీల కార్యక్రమానికి, ఆర్టిఫిషియల్ లింబ్స్ కార్యక్రమానికి ప్రతి క్లబ్ చక్కటి సహకారాలు అందిస్తుందని, రిపోర్టింగ్ చేయడంలో కూడా 87% సాధించటం అభినందనీయమని, దీనికి సహకరించిన క్లబ్ నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అక్టోబర్ 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు విజన్ కేర్ కార్యక్రమం నిర్వహించాలని ఇంటర్నేషనల్ నిర్దేశించిన మీదట ప్రతి క్లబ్ కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టి దిగ్విజయం చేయాలని దీనికి రికగ్నైజ్డ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ పి. దివ్యవాణి గారితో పాటు నేను కూడా సహకారం అందిస్తానని తెలియజేశారు. అక్టోబర్ నెలలో సర్వీస్ కాన్క్లేవ్ అనే ఒక ప్రోగ్రాంని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.

GET జిల్లా కోఆర్డినేటర్ లయన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం మన జిల్లా గవర్నరు లయన్ ప్రసాద్ గారు చక్కటి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని 15 నూతన క్లబ్బులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోగా దానిలో ఇప్పటికే నాలుగు

క్లబ్బులను ప్రారంభించడం జరిగిందని మరొక క్లబ్ త్వరలో రానున్నదని అలాగే ఈ సంవత్సరం పెట్టే ప్రతి క్లబ్ కొన్ని సంవత్సరాలు పాటు మనుగడ సాగించే విధంగా ఉండాలనే జిల్లా గవర్నర్ గారి సూచన మేరకు మంచి క్లబ్‌లను తీసుకురావడం జరుగుతుందని త్వరలో రెండు మహిళా క్లబ్బులు వచ్చే అవకాశం ఉందని నూతనంగా ప్రారంభించే ప్రతి క్లబ్‌కు తన వంతుగా 25 వేల రూపాయలు అందిస్తానని తెలియజేశారు.

GMT ఫ్యామిలీ అండ్ ఉమెన్ స్పెషలిస్ట్ డిస్టిక్ చైర్పర్సన్ లయన్ బండి జ్యోతి మాట్లాడుతూ మన జిల్లాలో ఉమెన్స్ క్లబ్స్ ఉన్నప్పటికీ ఇంకా ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని దానిపై దృష్టి పెట్టి నూతనంగా కొత్త మహిళా క్లబ్బులు రావటానికి కృషి చేస్తానని తెలియజేశారు. ప్రస్తుతం మన జిల్లాలో 6 క్లబ్బులు ఉన్నాయని, ప్రతి క్లబ్ నుంచి కనీసం ఒక ఉమెన్ సభ్యురాలిని, ఒక మహిళా స్టూడెంట్ మెంబర్‌ని ఇంటర్నేషనల్‌కి రిపోర్ట్ చేసినా కూడా 100 మంది పైగా మహిళా సభ్యులు వస్తారని ఆ విధంగా ప్రయత్నం చేయాలని, అక్టోబర్ నెలలో చేర్పించే ప్రతి మహిళా సభ్యులకి తనవంతుగా వెయ్యి రూపాయలు అందిస్తానని, మహిళా క్లబ్బును ప్రారంభించిన యెడల 25 వేల రూపాయలు అందిస్తానని తెలియజేశారు.

LCIF జిల్లా కోఆర్డినేటర్ లయన్ కె వి ఆర్ ఎన్ ముత్య ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మన జిల్లాకు 55 వేల డాలర్లు లక్ష్యంగా ఇవ్వగా గవర్నర్ గారు ప్రమాణ స్వీకారోత్సవం చేసే నాటికే 35000 డాలర్లు పూర్తిచేయటం, అలాగే మన క్యాబినెట్ ఇన్‌స్టలేషన్ నాటికి 50వేల డాలర్లు విరాళంగా అందించడం, ఈనాటికి 53 వేల డాలర్లు LCIFకు విరాళంగా అందించడం అభినందనీయమని తెలియజేశారు. దీనికి LCIF కో-ఆర్డినేటర్లుగా మేము అందించే 20000కు అదనంగా గవర్నర్ గారు మరొక 20,000 ఇవ్వటం అభినందనీయమని, దీనికి మనం అందరం వారికి కృతజ్ఞతలు తెలియచేయాలని, జిల్లాలో ఉన్న క్లబ్బులన్నీ కూడా 100% LCIF కనీసం 10 లేదా 20 డాలర్లు విరాళంగా అందించి, 100% క్లబ్ LCIFకు కాంట్రిబ్యూషన్ చేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.

జిల్లా గవర్నర్ గారు జోన్ చైర్‌పర్సన్స్‌ని వారి రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా ఆహ్వానిస్తూ, ఈ సంవత్సరం ప్రతి జోన్ చైర్‌పర్సన్ వారి జిల్లా గవర్నర్ మొదటి జోన్ అడ్వైజరీ కమిటీ మీటింగ్‌లను దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని, ఇంకా ముగ్గురు మాత్రమే నిర్వహించాల్సి ఉందని వీరందరినీ మోటివేట్ చేస్తూ చక్కగా వారి చేత జోన్ అడ్వైజరీ మీటింగ్‌లు నిర్వహింపచేస్తున్న జోన్ చైర్ పర్సన్స్ అడ్వైజర్ లయన్ ఆర్ శ్రీ లక్ష్మీదేవి గారికి అభినందనలు తెలియజేశారు.

జోన్ చైర్‌పర్సన్‌లు వారి యొక్క రిపోర్ట్‌లను తెలియజేస్తూ ఇప్పటివరకు వారి వారి జోన్‌లలో క్లబ్బులన్నీ చాలా చక్కగా పనిచేస్తున్నాయని దాదాపుగా అన్ని క్లబ్బుల వారు ఇంటర్నేషనల్ డ్యూస్ చెల్లించారని, గవర్నర్ గారి ప్రోగ్రామ్ అయిన సిమెంట్ బెంచీలు, ఆర్టిఫీషియల్ లింబ్స్ కార్యక్రమానికి క్లబ్బులన్నీ చక్కగా సహకరిస్తున్నాయని, ఇకముందు కూడా క్లబ్బుల ద్వారా చక్కటి కార్యక్రమాలు జరిగే లాగా చూసి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.

చక్కగా వారి వారి రిపోర్టులు అందించిన జోన్ చైర్పర్సన్ అందరిని గవర్నరు గారు అభినందిస్తూ, క్లబ్ నుంచి కనీసం 10 సిమెంట్ బ్రిడ్జిలు ఒక ఆర్టిఫీషియల్ లింబ్ వచ్చేలాగా చూడాలని, అలాగే ప్రతి క్లబ్ నుంచి 100% క్లబ్ సభ్యులు LCIFకు విరాళం అందించే విధంగా కృషి చేయాలని సూచించారు.

ఎవరైనా సభ్యులు LCIFకు 10000 చెల్లించిన ఎడల వారికి 2000 రూపాయలు, 5000 రూపాయలు చెల్లించిన వారికి 1000 రూపాయలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

ఇమీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వి.వి.పి.ఎస్. ఆంజనేయులు గారు మాట్లాడుతూ, జిల్లాని ప్రతి కార్యక్రమం ముందుకు నడిపిస్తూ చక్కటి ప్రోగ్రాములతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా గవర్నర్ లయన్ ఎన్ వి వి ఎస్ వి ప్రసాద్ గారికి అభినందనలు తెలియజేస్తూ, క్యాబినెట్ సభ్యులందరూ చక్కగా జిల్లాకు సహకరిస్తున్నారని, గ్లోబల్ యాక్షన్ టీం వారు, LCIF కోఆర్డినేటర్లు, జోన్ చైర్‌పర్సన్స్ వారివారి రిపోర్టులను ఎంతో చక్కగా ప్రజెంట్ చేయడం అభినందనీయమని తెలియజేస్తూ నవంబర్ ఒకటవ తేదీన అమ్మ కళ్యాణ మండపంలో 2025-2026 సంవత్సరానికి గాను అవార్డ్స్ అందించనున్నామని, దానికి అందరూ హాజరు కావాలని తెలియజేశారు.

జిల్లా గవర్నర్ అడ్వైజర్ మరియు మల్టిపుల్ జి ఎల్ టి కోఆర్డినేటర్ లయన్ దామర్ల శ్రీ శాంతి గారు మాట్లాడుతూ. చక్కగా ఈ సంవత్సరం ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా, వినూత్నంగా నిర్వహిస్తు మన జిల్లాని మల్టిపుల్ లో మొదటి స్థానంలో ఉంచిన గవర్నర్ ఎన్‌వివిఎస్ ప్రసాద్ గారికి అభినందనలు తెలియజేశారు. అలాగే చక్కగా పి పి టి ద్వారా జిల్లా రిపోర్ట్ అందించిన క్యాబినెట్ సెక్రెటరీ, జిల్లా కార్యక్రమాలపై చక్కటి వివరాలను అందించిన గ్లోబల్ యాక్షన్ టీమ్‌ని, LCIF కోఆర్డినేటర్‌ని, జోన్ చైర్‌పర్సన్స్‌కి అభినందనలు తెలియజేశారు.

ప్రస్తుతం మెంబర్‌షిప్ లో ముందున్నప్పటికీ రాబోయే రోజుల్లో 700 మంది సభ్యులు డ్రాప్ అయ్యే అవకాశం ఉంది కాబట్టి ఆ లోటును పూర్తి చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేసి నూతన సభ్యులను ఇంటర్నేషనల్ కు రిపోర్టు చేయాలని సూచించారు. జోన్ చైర్ పర్సన్స్ అందరూ సేవా కార్యక్రమాలు మరియు క్లబ్ అడ్మినిస్ట్రేషన్ పైన దృష్టి పెట్టి క్లబ్బుల వారికి సహకారం అందించాలని కోరారు.

క్యాబినెట్ సభ్యులందరూ క్రమశిక్షణతో సకాలంలో మీటింగ్‌కి హాజరుకావాలని అప్పుడే మీటింగ్‌ని నిర్వహించడానికి గవర్నర్ గారికి

చక్కగా అవకాశం ఉంటుందని తెలియజేస్తూ, క్యాబినెట్ సభ్యులకు అడ్వైజర్‌గా ఉన్న పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డి గోపినాథ్ గారిని ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో మీరు జోన్ చైర్ పర్సన్స్‌కి GAT సభ్యులకు చక్కటి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈరోజు ఈ క్యాబినెట్ మీటింగ్ హోస్ట్ చేస్తున్న విజయవాడ ఆటోనగర్ జెమ్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ కె.బాలాజీ గారికి, వారి కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. 18 మందికి గాను 15 మంది జోన్ చైర్ పర్సన్స్ హాజరు అవ్వటం అభినందనీయమని తెలియజేస్తూ, ఈ సంవత్సరం మన జిల్లా నుంచి పదిమంది విశాఖపట్నంలో జరిగిన RLLI శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారని, ముగ్గురు సభ్యులు కోజికోడ్‌లోని ఐఐఎం కాలేజీలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరవ్వటం అభినందనీయమని తెలియజేశారు.

1st VDG లయన్ చెన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం మన గవర్నర్ గారి నాయకత్వంలో చక్కటి సేవా కార్యక్రమాలతోనేకాక చక్కటి అడ్మినిస్ట్రేషన్ తో ముందుకు వెళుతున్న మన జిల్లా గవర్నర్ గారికి , చక్కటి రిపోర్టులు అందించిన GAT టీం సభ్యులకు, జోన్ చైర్‌పర్సన్స్ అందరికీ అభినందనలు తెలియజేశారు.

ప్రతి క్లబ్బు కనీసం ఒక బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ని విధిగా నిర్వహించి రక్తం అవసరమైన వారికి అందించడానికి కృషి చేయాలని, అక్టోబర్ 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే విజన్‌కేర్ సర్వీస్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. 109 సంవత్సరాల లయన్స్ చరిత్రలో ఒక తెలుగు వ్యక్తి మూడవ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కాబోయే 110వ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ కి ఎక్కువ మంది పాల్గొనటానికి ప్రయత్నం చేయాలని, వాషింగ్టన్ డిసిలో 2027 జులై మూడో తేదీ నుంచి ఆరవ తేదీ వరకు జరిగే ఇంటర్నేషనల్ కన్వెన్షన్ వివరాల గురించి PPT ద్వారా తెలియజేశారు. జులై 4వ తేదీన అమెరికాలో నిర్వహించే 250వ స్వాతంత్ర దినోత్సవ సమయంలో మనం అక్కడ ఉండడం ఎంతో అదృష్టం అని, 200 దేశాలతో జరిగే లయన్స్ పెరేడ్ ఎంతో అద్భుతంగా ఉంటుందని తెలియజేశారు.

2nd VDG లయన్ డా॥ ఎర్రం రెడ్డి గాంధీ గారు మాట్లాడుతూ , చక్కటి రిపోర్టులను అందించిన గ్లోబల్ యాక్షన్ టీమ్‌కి, జోన్ చైర్‌పర్సన్స్‌కి అభినందనలు తెలియజేశారు. ఇటీవల కోజికోడులో జరిగిన IIM ట్రైనింగ్ కోర్స్ గురించి వివరాలు తెలియజేశారు. వీటిలో మూడు రకాల కోర్సులు ఉంటాయని మొదటిది యువతకు ఉంటుందని, రెండవ గ్రూపులో లయన్స్‌లో ఉన్న ఆసక్తి కలిగిన వారికి అవకాశం ఉంటుందని, మూడోది కేవలం లీడర్‌షిప్ లో ఉన్న వారికి అవకాశం ఉంటుందని, రాబోయే సంవత్సరంలో ఎవరికైనా ఆసక్తి ఉన్నట్టయితే మేము వెళ్లిన కోర్సుకి అటెండ్ అయ్యే అవకాశం ఉంటుందని అటువంటి వారు ఎవరైనా ఉంటే తెలియ జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటే మనలో తప్పనిసరిగా కొన్ని మార్పులు జరుగుతాయని, వాటిని మన జీవితానికి, లయనిజానికి అన్వయించినట్లయితే చక్కటి రిజల్ట్స్ వస్తాయని, మొదటిరోజు ఐఐఎం డైరెక్టర్ తో ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని తెలియజేస్తూ, డిసెంబరు 19 నుంచి 22వ తేదీ వరకు నేపాల్‌లోని ఖాట్మండులో జరిగే ISAME ప్రోగ్రాం గురించి వివరాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో 14 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని ఎంతో చక్కటి విషయాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని, అవకాశం ఉన్న వారందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

క్యాబినెట్ అడ్వైజర్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డి గోపీనాథ్ గారు మాట్లాడుతూ లయనిజంలో మార్పు తీసుకురావాలనే తపన తో చక్కగా పనిచేస్తున్న మన గవర్నర్ లయన్ ప్రసాద్ గారికి అభినందనలు తెలియజేశారు. క్యాబినెట్ మీటింగ్ కి సమయానికి హాజరైతే సమయానికి ముగించుకునే అవకాశం ఉందని తెలియజేస్తూ అందరూ సమయ పాలన పాటించాలని అలాగే గవర్నర్ గారు సూచించే విధంగా డ్రెస్ కోడ్‌తో అందరూ హాజరైతే బాగుంటుందని తెలియజేశారు. లయనిజం అనేది ఒక ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ దానికి తగ్గట్టుగా మనందరం నడుచుకుంటే బాగుంటుందని సూచించారు. ఇటీవల జరిగిన ఉమెన్స్ కార్యక్రమాన్ని పూర్తిగా మహిళలు నిర్వహించి విజయవంతం చేసినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

LCIF ఫౌండేషన్ ఎంతో గొప్ప సంస్థని ఆ సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని దానికి అందరూ విరాళాలు అందించడం ద్వారా మరింత పటిష్టంగా సంస్థ ఎదిగేలాగా చేయాలని సూచించారు

ఇటీవల గరిమెళ్ళ లక్ష్మీ సమీర ఈస్ట్ లయన్స్ ఐ హాస్పటల్‌కి LCIF గ్రాంటు రావడం జరిగింది. దానికి సంబంధించిన రిపోర్టును క్యాబినెట్ సభ్యులకి సమర్పించామని ఇది ఇప్పటికే ఆమోదించ బడినప్పటికీ మీకు సమాచారం నిమిత్తం మొదటి క్యాబినెట్ మీటింగ్ లో చెప్పిన విధంగా అందిస్తున్నామని, ఆడిటర్ రిపోర్టుని LCIF క్లోజ్డ్ రిపోర్టుని క్యాబినెట్ సభ్యులకు అందించడం జరిగింది.

గవర్నర్ గారు మాట్లాడుతూ మన జిల్లాలో ట్రస్టులు గాని ఫౌండేషన్‌లు గాని క్లబ్బు స్థాయిలో గాని, జిల్లా స్థాయిలో గాని ఉన్నట్లయితే వాటి వివరాలన్నీ జిల్లా ఆఫీసుకి అందించవలసిందిగా కోరడం జరిగింది. ఇంటర్నేషనల్ లయన్స్ ఎంబ్లమ్ పాలసీ ప్రకారం ప్రతి ట్రస్టు లేదా ఫౌండేషన్ ఇంటర్నేషనల్ నుండి తప్పనిసరిగా ఆమోదం పొందవలసి ఉన్నందున ఈ వివరాలు అందించ వలసిందిగా కోరుతూ ఎవరైనా ఆమోదం పొందనట్లయితే, దానికి ఇంటర్‌నేషనల్ ద్వారా ఆమోదం పొందవలసి ఉంటుందని తెలియజేశారు.

మూడో క్యాబినెట్ మీటింగ్‌ని జనవరి 31వ తేదీన నిర్వహించడానికి నిర్ణయించడం జరిగిందని సభ్యులందరికీ తెలియజేశారు

అక్టోబర్ 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే విజన్ కేర్ సర్వీస్ గురించి లయన్ దామెర్ల శ్రీ శాంతి గారు వివరిస్తూ ప్రతిరోజు చేయవలసిన కార్యక్రమాన్ని పి పి టి ద్వారా సభ్యులందరికీ సవివరంగా వివరించి ప్రతి క్లబ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాకి My Lci పోర్టల్ లో కూడా అప్లోడ్ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విజన్ కేర్ డిసి లయన్ పి.దివ్యవాణి, జిఎస్టి కోఆర్డినేటర్ లయన్ టి సుధీర్ పాల్ రెడ్డి సహకరిస్తారని తెలియ జేశారు.

లయన్ గాంధీ గారు మాట్లాడుతూ మనం క్యాబినెట్ సభ్యుల్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మొదటి క్యాబినెట్ మీటింగ్ నుండి ఈ క్యాబినెట్ మీటింగ్ వరకు యాక్టివ్‌గా అన్ని కార్యక్రమాలలో పాల్గొన్న క్యాబినెట్ సభ్యుడికి క్యాబినెట్ ఎక్స్‌లెంట్ పెర్ఫార్మన్స్ అవార్డు ఇవ్వదల్చామని, ఈ అవార్డుకి డీజీ టీమ్ నిర్ణయం మేరకు లయన్ మేడా పూర్ణచంద్రరావు గారిని ఎంపిక చేయడం జరిగిందని తెలియజేస్తూ వారికి గవర్నర్ గారి చేతుల మీదుగా అవార్డును అందించడం జరిగింది.

క్యాబినెట్ కార్యదర్శి ఎం రవీంద్ర వందన సమర్పణతో జిల్లా గవర్నర్ గారు క్యాబినెట్ సమావేశాన్ని ఏజెండ్ చేయడం జరిగింది.

మొదటి క్యాబినెట్ సమావేశానికి హాజరైన క్యాబినెట్ సభ్యుల వివరాలు :

DISTRICT GOVERNOR
Lion N.V.V.S.V. PRASAD

IMM.PDG, LCIF CHAIRPERSON
Lion V.V.P.S. ANJANEYULU

FIRST VICE DISTRICT GOVERNOR
Lion CHENNAREDDY SRINIVASA REDDY

SECOND VICE DISTRICT GOVERNOR
Lion Dr. YERRAMREDDY GANDHI

PMCC, ADVISROR TO DISTRICT GOVERNOR
Lion DAMARLA SRI SANTHI

HONORARY COMMITTEE CHAIRPERSON & MD 316 COUNCIL SECRETARY
Lion GADDE SESHAGIRI

PDG, ADVISOR TO DISTRICT CABINET
Lion D. GOPINATH

DISTRICT CABINET SECRETARIES
Lion M RAVINDRA
Lion TUMMALA RAMESH BABU
Lion G V S SARMA

DISTRICT CABINET TREASURERS
Lion Er. P. PRABHAKAR RAO
Lion N CH RAJESWARA RAO
Lion JASTI VENKATESWARA RAO

CHIEF DISTRICT CO – ORDINATOR GLOBAL CAUSES
Lion RAMISETTI KONDALA RAO

ZONE CHAIRPERSON'S ADVISOR
Lion RUTTALA SREE LAKSHMI DEVI

FACE TO FACE WITH DG
Lion S E SREENIVAS

GLOBAL ACTION TEAM
Lion P. RAMAKRISHNA
Lion Y SRINIVASA RAO
Lion KORRAKUTI SYAM PRASAD
Lion T SUDHEER PAUL REDDY
Lion Adv BANDI JYOTHI
Lion K J CHANDRARAO
Lion J SRI RAM PAVAN

DISTRICT LCIF CO ORDINATOR
Lion Adv K V R N MUTYA PRASAD

ZONE CHAIRPERSONS
Lion RAYAPATAI RADHA KRISHNA
Lion Er P RAMESH CHAKRAVARTHI
Lion MALLEMPATI PRASAD
Lion KASTURI V V PADMABHUSHAN
Lion PERAKAM SIVARAJU
Lion SURISETTY SRIDEVI
Lion D SAI CHAND
Lion KOTA PHANEEDRA BABU
Lion NUKALA DILEEP KUMAR
Lion K SARADA
Lion Y BABU RAO
Lion ANNE SAMBASIVA RAO
Lion S. JAYALAKSHMI DURGA
Lion SRIPURAPU KRISHNA RAO
Lion Dr VEERLA KIRAN

RECOGNISED DISTRICT CHAIRPERSONS
Lion T TIRUPATHI REDDY
Lion KATRAGADDA RAJANI
Lion Adv. V HAZARATHAIHA GUPTA
Lion Er B HARANATH BABU

Lion NANDIGAMA PADMAJA
Lion ANKALA SATYANARAYANA
Lion SURYADEVARA SREE VENU
Lion PUNURU DIVYAVANI
Lion MADDINENI CHAKRADHAR
Lion MEDA PURNA CHANDRA RAO

DISTRICT ACTION TEAM
Lion UPADRASHTA RAMABABU
Lion K RAMDEV PILLEY
Lion Dr G RAJENDRA PRASAD
Lion DUTTA SRINIVAS
Lion Ch VIJAYA SREE
Lion GATTI LAKSHMI
Lion Dr Ch MANOJ KUMAR
Lion ANNE KUSUMA
Lion SHAIK ABDUL REHAMAN

DISTRICT GUEST
Lion S BADARI NARAYANA
Lion P. SEETARAMIAH
Lion R D SHAH

DISTRICT ADVISORY BOARD
Lion G. RAMABRAHMAM

GOVERNOR'S IMPACT TEAM
Lion Dr D CHINA KONDALA RAO(CHINNA)
Lion KOMMINENI RAJESH KANNA
Lion V JANARADHANA RAO
Lion MAKKENA VINOD KUMAR
Lion D. VENKATA NAGA SUDHAKAR

GMA DISTRICT CO ORDINATORS
Lion SHAIK KASIM SAIDA
Lion Adv. BANDI NANCHARAIAH
Lion BALUSU SRINIVASA RAO
Lion P SOBHAN KUMAR

GMT SUPPORT TEAM CO - CHAIRPERSONS
Lion B RAVI KUMAR

GLT SUPPORT TEAM CO - CHAIRPERSONS
Lion DAMARLA SRINIVASA RAO
Lion BEVERA INDIRA
Lion Y SOMA SUNDARA RAO

GST SUPPORT TEAM CO - CHAIRPERSONS
Lion R LALITHA KUMARI
Lion A. SARABANDI RAO

GET SUPPORT TEAM CO CHAIRPERSON
Lion JASTI SRINIVASA RAO

GAT MARKETING SUPPORT TEAM CO CHAIRPESONS
Lion J V SUBRAMANYAM
Lion M BABJI
Lion T JAGAN MOHAN REDDY

DIST. WOMEN & FAMILY SUPPORT TEAM
LION TELUGU RAMYA
Lion B. PADMAVATHI

VISION CARE TEAM CO CHAIRPERSONS
Lion M SEETARAMAIAH

HUNGER PROGRAMME TEAM CO CHAIRPERSONS
Lion MLSRK PRASAD
Lion A VISHNUMAHESWARA RAO

ENVIRONMENT PROGRAMME SUPPORT TEAM
Lion A. SRINIVAS PHANEENDRA
Lion G NARAYANA REDDY
Lion V SHIVA KUMAR
Lion B. SRINIVASA PRASAD

SHE SAKTHI TEAM
Lion TARALA ROOPCHAND
Lion BANDARU KAVITHA
Lion M. VASUNDHARA DEVI
Lion R. ARUNA KUMARI

DISTRICT INFORMATION TEAM
Lion M LEELA PRASAD
Lion YEEDI BABURAO

DISTRICT CHAIRPERSONS
Lion M. VENKATESWARA RAO
Lion NARRA SAI BABU
Lion G. CHANDRA SEKHARA RAO
Lion K SARADHA VANI
Lion R NAGA MANI
Lion R MURALIDHARA RAO
Lion Dr. S. RAJAKESAVA PRASAD
Lion Ch SANKARA RAO
Lion K VENKATESWARA RAO
Lion S.V.V. SATYANARAYANA
Lion M. PARVATESWARA RAO
Loin G. SUBRAHMANYAM
Lion P V HANUMANTHA RAO
Lion P RAMA SEETA
Lion A. MURALI MOHAN
Lion TALLURI PRAVEEN
Lion KEMISETTY KRISHNA
Lion BEVARA NAGESWARA RAO
Lion M.V.L. KANTHA RAO
Lion BINGUMALLA BALAJI
Lion M S IMAM BHASA
Lion KAREMAPUDI RAMESH
Lion BOPPANA MOHAN RAO
Lion S. VENKATA RATNAM
Lion P RANGA PRAKASH
Lion MH RAMANUJA GUPTA
Lion ABDUL KALAM
Lion T HANUMAL NAGACHAND
Lion K.V. RAMA SASTRY
Lion Md. HUMAYUN
Lion VADLAMUDI BHARGAV
Lion T JAYASHREE
Lion D KAILASA RAO
Lion K .V.BALARAMA KRISHNA MURTHY
Lion K UMA
Lion K. SATYA KRISHNA PRASAD
Lion K. NAGESWARA RAO
Lion CH. VENKATESWARA RAO
Lion K. UMA MAHESWARA RAO
Lion T VASU DEVA GUPTA
Lion VIGRAHALA SIVA KUMAR
Lion M V KOTI REDDY
Lion PATURI SEETA RAMA RAO
Lion Ch N SATYANARAYANA MURTHY
Lion Ch.V. RAMANA REDDY
Lion A.V. SEETHARAMAIAH
Lion K V PITCHIAH
Lion P ANIL KUMAR
Lion MADDALI NAGESWARA RAO
Lion M PADMAJA
Lion YARLAGADDA SIVA PRASAD
Lion T.K. GOPI KRISHNA
Lion B. JHANSI LAKSHMI
Lion B. SANJEEVA RAO



(Ln. M. Ravindra)
District Cabinet Secretary